ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.7 ၊ కనిష్ఠం 17.4



కామారెడ్డి
జిల్లా వార్తలు
3
సోమవారం 27 జనవరి 2025

గడికోటలో 'మన సంస్కృతి మేళా'

దోమకొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గడికోటలో ఆదివారం మన సంస్కృతి మేళా కార్యక్రమం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోటలో జెండాను ఆవిష్కరించారు. వివిధ రకాల స్టాళ్లను ప్రదర్శించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు జాతీయ గీతాలపై నృత్యాలు చేశారు. జిల్లా పోలీసు కళాజాతా బృందం సభ్యులు ఆన్‌లైన్ మోసాలపై వివరించారు. కార్యక్రమంలో కామినేని అనిల్ కుమార్, కోట మేనేజర్ బాబ్జి, మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, మాజీ సర్పంచ్ నల్లవు అంజలి, శ్రీనివాస్, నిమ్మ శంకర్, షమ్మీ, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం!

కామారెడ్డి టౌన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తుందని అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం ఆదివారం నుంచి నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని వాటిని ప్రతీ లబ్ధిదారుడికి అందేవిధంగా కృషి చేస్తామని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కామారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులను, ఉద్యోగులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుంచి విముక్తి పొందిన భారతదేశం స్వతంత్ర దేశంగా ఏర్పడిందన్నారు. కానీ భారతదేశ పౌరుని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి స్వతంత్ర పోరాట ఆశయాలను నెరవేర్చడానికి భారత ప్రభుత్వానికి రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగిందన్నారు. దేశ రాజ్యాంగాన్ని రూపొందించుటకు 1947 ఆగస్టు 28న రాజ్యాంగ నిర్మాణ కమిటీ ఏర్పాటు చేయడమైందన్నారు. ఈ కమిటీ అధ్యక్షునిగా బాబా సాహెబ్ అంబేద్కర్ బాధ్యతలు చేపట్టారన్నారు. దాదాపు 2 సంవత్సరాల పాటు 308 మంది సభ్యులు విపులంగా చర్చించి, సవరణలు చేసి భారత రాజ్యాంగాన్ని తయారు చేశారన్నారు. దానిని ఇంగ్లీష్, హిందీ భాషల్లో చేతి రాతతో రాసి అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. భారత స్వతంత్ర పోరాటానికి బాధ్యత వహించిన ఆనాటి నాయకులు 1930లో పూర్ణ స్వరాజ్య కోసం ప్రకటన చేసిన జనవరి 26న పూర్ణ స్వరాజ్య జయంతి దినోత్సవం జరుపుకోవాలని జాతికి పిలుపు నిచ్చింది. ఈ తేదీకి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా ఆనాటి నుంచి భారత రాజ్యాంగం అమలులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఆనాటి నుంచి జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయిందన్నారు. భారతదేశం సర్వసత్తాక, సౌమ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగంగా అవతరించిందన్నారు. ప్రజలందరికీ ప్రాథమిక హక్కులు కల్పించారన్నారు. అలాగే ప్రతీ పౌరుడు దేశసేవకు, దేశ అభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలను కల్పించారన్నారు. వీటన్నింటికీ గుర్తుగా రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు.



కార్యక్రమానికి హాజరైన అధికారులు, ప్రజలు

వ్యవసాయ అభివృద్ధి రైతు సంక్షేమానికే పెద్దపీట

రైతును రాజుగా చేయాలనే ఉద్దేశ్యంతో తొలి సారిగా రూ.2లక్షల వరకు ఒకే దఫాలో రైతులను రుణ విముక్తులను రాష్ట్ర ప్రభుత్వం చేసిందని తెలిపారు. జిల్లాలో పంటల రుణమాఫీ ద్వారా 1లక్ష 258 మంది రైతులకు 718 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారన్నారు. వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తూ రైతుభరోసా సహాయాన్ని ప్రతీ సంవత్సరం ఎకరాకు రూ.12 వేలకు పెంచారని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయాన్ని ఆదివారం నుంచి అందించడానికి నిర్ణయించబడిందని తెలిపారు. గత వానాకాలంలో పండిన 4లక్షల 31వేల 549 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 424 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేసి, 1001 కోట్ల 20లక్షల రూపాయలను 86వేల 749 మంది రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 1లక్ష 663 మెట్రిక్ టన్నుల సన్న రకం వడ్లను 15వేల 889 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి 51కోట్ల రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రజాపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వడానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందడం కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో 15 వేల 501 మంది రైతు కూలీ కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.

- నేటి నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల పంపిణీ
- వ్యవసాయ అభివృద్ధి రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత
- ప్రజా సంక్షేమంపై దృష్టి.. నాలుగు పథకాల అమలుకు శ్రీకారం
- ప్రతీ ఒక్కరికి పథకాలు అమలయ్యేలా అధికారులు కృషి చేయాలి
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజా సంక్షేమంపై దృష్టి

ప్రజా సంక్షేమంపై దృష్టి సారించి ఆయా పథకాలను ఒక్కొక్కటి అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వం దగ్గరున్న వివరాల ఆధారంగా రేషన్‌కార్డులేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్‌కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మీ సేవ ద్వారా రేషన్‌కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామసభల ద్వారా ఆమోదించుకొని అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఇంతే కాకుండా ఏవరైన కొత్త దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని కూడా స్వీకరించి పరిశీలన చేయబడుతాయని అన్నారు. గత నాలుగు రోజులుగా జరిగిన గ్రామసభలకు హాజరుకాలేని వారు మండల కేంద్రంలోని ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న 2 లక్షల 54 వేల రేషన్‌కార్డుల ద్వారా నెలకు 5 వేల 454 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 1,49,318 మంది వినియోగదారులకు 2లక్షల 97 వేల 121 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దీనికి గాను ప్రభుత్వం 13 కోట్ల 80లక్షల సబ్సిడీ అందించదని తెలిపారు. జిల్లాలో అన్ని రకాల పింఛన్‌లు కలిపి 1లక్ష 64 వేల మంది పింఛన్ లబ్ధిదారులకు ప్రతీ నెల రూ.36 కోట్ల 67లక్షల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు పైసా ఖర్చులేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుం చి ఎక్కడికైన ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం కోసం ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టారని అన్నారు. ఇప్పటి వరకు 2కోట్ల 19 లక్షల 82 వేల మంది ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. దీని ద్వారా మహిళలకు రూ.101 కోట్ల లబ్ధి చేకూరిందని అన్నారు. అన్ని రకాల సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఇతర సంక్షేమ సంస్థల్లో చదువుకొనే విద్యార్థులకు డైట్‌మెనూను ప్రకటించడంతో 9వేల 742 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది. వీటి నిర్వహణ గురించి 12కోట్ల 65లక్షల 71వేలను మంజూరు చేశారు. గృహజ్యోతిలో భాగంగా జిల్లాలోని 1లక్ష 64వేల 395 మంది వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందించడం జరుగుతుందని ప్రభుత్వం 51కోట్ల 10లక్షలను ఖర్చు చేస్తుందని తెలిపారు. పక్కా ఇళ్ల లేని వారిని గుర్తించి ఇల్లు కట్టుకునేందుకు స్థలం ఉన్నవారిది ఒక జాబితాగా స్థలం లేనివారిది రెండో జాబితాగా గ్రామసభల్లో ప్రచురించడం జరిగిందని తెలిపారు. దీని ప్రకారం అర్హులను గుర్తించి వారికి నాలుగు విడుతల్లో 5 లక్షలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత సంవత్సరంలో 17 వేల మంది నిరుపేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీలో భాగంగా శస్త్ర చికిత్సలు, చికిత్స గురించి 38 కోట్ల 40 లక్షలను ఖర్చు చేశారని తెలిపారు. అంతకుముందు పలు పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకర్షించాయి. అనంతరం ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సింధూశర్మ, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, ఏఎస్పీ నరసింహారెడ్డి, చైతన్యారెడ్డి, డీఎఫ్‌వో నిఖిత, అదనపు కలెక్టర్‌లు శ్రీనివాస్‌రెడ్డి, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

26 గ్రామాల్లో నాలుగు పథకాల అమలుకు శ్రీకారం

- రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పంపిణీ
- ఆయా చోట్ల పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్, ప్రభుత్వ సలహాదారు, అధికారులు

కామారెడ్డి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో మొత్తం 22 మండలాల పరిధిలో 26 గ్రామాల్లో నాలుగు పథకాలకు సంబంధించిన ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభల్లో రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ గృహాల పథకాలకు సంబంధించి ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ గూడెంలో, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాచారెడ్డి మండలం రాజ్‌ఖాన్‌పేటలో, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బిచ్కుంద మండలం గుండెకల్లూర్‌లో, పెద్దకొడప్‌గల్ మండలం చిన్నతక్కడపల్లి గ్రామసభలలో, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు బాన్సువాడ మండలం చిన్న నాగారం గ్రామంలో ధ్రువపత్రాలు అందించారు.

26 గ్రామాల్లో లబ్ధిదారులకు పత్రాల అందజేత

జిల్లాలోని బాన్సువాడ మండలం చిన్ననాగారం, భిక్కనూరు మండలం ర్యాగట్లపల్లి, బీబీపేట మండలం శివారు రామిరెడ్డిపల్లి, బిచ్కుంద మండలం గుండెకల్లూరు, బీర్కూర్ మండలం రైతునగర్, దోమకొండ మండలం సీతారాంపల్లి, గాంధారి మండలం బ్రాహ్మణపల్లి, జుక్కల్ మండలం బంజర్‌పల్లి, కామారెడ్డి మండలం గూడెం, తిమ్మక్‌పల్లి, లింగంపేట మండలం ఎల్లారం, మాచారెడ్డి మండలం రాజ్‌ఖాన్‌పేట, మద్నూర్ మండలం రాచూర్, నాగిరెడ్డిపేట మండలం అచ్చయిపల్లి, నస్రూల్లాబాద్ మండలం రాముల గుట్టతండా, నిజాంసాగర్ మండలం సుల్తాన్‌నగర్, పెద్దకొడప్‌గల్ మండలం చిన్నతక్కడపల్లి, పిట్లం మండలం హుస్నాపూర్, రాజంపేట మండంల నడిమితండా, రామారెడ్డి మండలం కన్నాపూర్ తండా, సదాశివనగర్ మండలం వజ్జపల్లికుర్దు, కలాన్, తాడ్వాయి మండలం సంతాయిపేట, ఎల్లారెడ్డి మండలం మల్లాయిపల్లి గ్రామాల్లో మొదటి విడుతగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు. ఆయా గ్రామాల్లో రైతు భరోసాకు సంబంధించి 9062 మంది రైతులకు 13వేల 934.17 ఎకరాలకు సంబంధించి రూ.8కోట్ల 25లక్షల 22వేల 820 లను అందించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 1984 మంది దరఖాస్తు చేసుకోగా అసలైన లబ్ధిదారులు 93గా గుర్తించి ధ్రువపత్రాలు అందించారు. ఇక ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులకు సంబంధించి ఆయా లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందించారు.

ఫిషింగ్ కాంపిటేషన్

పోటీలను అడ్డుకున్న అధికారులు

- అనుమతులు లేకుండా ఎలా నిర్వహిస్తారని అధికారుల ప్రశ్న

నిజాంసాగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులో ఆదివారం నిర్వహించతలపెట్టిన ఫిషింగ్ కాంపిటేషన్ పోటీలను జిల్లా అధికార యంత్రాంగం నిలిపి వేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో మిస్టర్ బాయ్ ఫిష్ విలాంగ్స్(హైదరాబాద్) తెలంగాణ వారు నిజాంసాగర్ ప్రాజెక్టులో ఫిష్ కాంపిటేషన్ పోటీలను నిర్వహించేందుకు గత నెల డిసెంబరు 28న నిజాంసాగర్ విచ్చేసి వాల్‌పోస్టర్ల ద్వారా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొనే ఒక్కొక్కరికి రూ.1500చొప్పున ఒక జట్టులో ముగ్గురు ఉంటారు. ఒక్కొక్క జట్టుకు రూ. 4,500 చెల్లించిన వారు మాత్రమే అర్హులని ప్రకటించారు. దాదాపు ఐదు రోజులుగా పోటీలు నిర్వహించేందుకు ముమ్మర ప్రచారం చేసిన నిర్వాహకులకు చివరికి నిరాశనే మిగిలింది. ఈ పోటీల్లో ముగ్గురేసి వ్యక్తులకు ఒక జట్టుగా పరిగణించి పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లను చేశారు. ఈనెల 25వ తేదీన నిజాంసాగర్ ప్రాజెక్టులో ఫిషింగ్ కాంపిటేషన్ పోటీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని నీటి పారుదల మత్స్యశాఖ అధికార యంత్రాంగం నిర్వాహకులకు హుకూం జారీ చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర మత్స్యశాఖ డైరెక్టర్‌తో పాటు పోలీసులకు లేఖను పంపారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో ఫిష్ కాంపిటేషన్ పోటీలు నిర్వహించరాదని స్థానిక ఎస్సై నిర్వాహకులకు వివరించారు. అన్ని సదుపాయాలు పూర్తి చేసు కున్న ఫిషింగ్ కాంపిటేషన్ నిర్వాహకులకు పోటీలను రద్దు చేసుకున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో ఫిషింగ్ కాంపిటేషన్ పోటీలు నిర్వహిస్తే నిజాంసాగర్ ప్రాజెక్టులో మత్స్య సంపద తగ్గిపోవడమే కాకుండా వృత్తిపైన ఆధారపడి ఉన్న జాలర్ల జీవనం అగమ్యగోచరంగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది ఈ పోటీల్లో నైపుణ్యత సాధించిన జట్లకు రూ.లక్ష నగదు ప్రోత్సాహక బహుమతిని అందించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ పోటీల్లో దాదాపు 300మంది చేప వేటగాళ్లు పాల్గొనేందుకు ఎంట్రీ చేసుకున్నట్లు సమాచారం. ఈ ఫిషింగ్ కాంపిటేషన్ పోటీలను తిలకించేందుకు వచ్చేవారు రూ.500 ఎంట్రీఫీజు చెల్లిస్తే వారికి బ్రేక్ ఫాస్ట్, టీ, మధ్యాహ్న భోజనంతో పాటు 12 గంటల పాటు తిలకించే వారికి తాగునీటి బాటిల్‌ని కూడా సరఫరా చేసేందుకు వసతులు కల్పించారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో ఫిషింగ్ కాంపిటే షన్ పోటీలు రద్దు కావడంతో ఎంట్రీ చేసుకున్న జట్లు నిరాశకు గురయ్యారు.

ముందుగా అధికారుల అనుమతి తీసుకోవాలి

- జిల్లా ఫిషరీష్ అధికారి శ్రీపతి



ఫిషింగ్ కాంపిటేషన్ పోటీలు నిర్వహించే మిస్టర్ బాయ్ ఫిష్ విలాన్స్ హైదరాబాద్ వారు జిల్లా కలెక్టర్ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. ఈ పోటీలు నిర్వహించేవారు ఫిషరీస్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్‌కు ముందుగానే అర్జీ పెట్టుకోవాలి. నిజాంసాగర్ ప్రాజెక్టుపైన ఆధారపడి ఉన్న జాలరుల అనుమతి పత్రాన్ని కూడా పొందాల్సిన అవసరం ఉంటుంది.



గూడెంలో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ

పేదల సంక్షేమానికే ప్రాధాన్యం

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

కామారెడ్డి టౌన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. ఆదివారం కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల లబ్ధిదారులకు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. గూడెం గ్రామంలో 178 ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా 546, ఆత్మీయభరోసా కింద 8 మంది లబ్ధిదారులకు రూ.12వేల చొప్పున, 36 మందికి కొత్త రేషన్‌కార్డులు అందించడం జరిగిందని తెలిపారు. బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. మాటలకే పరిమితమయిన గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదని మాట ఇస్తే చేసి తీరుతుందని అన్నారు. మాటలతో కాకుండా పండుగ వాతావరణంలో పేదలకు అభివృద్ధి పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానాల కంటే ఇంకా ఎక్కువగానే అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే ప్రతిపక్షాలకు ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


మెండోరలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయజెండాను ఎగురవేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,జనవరి26(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంతో పాటు సాలూర, బోధన్ మండలంతో పాటు డివిజన్‌లోని అన్ని మండలాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్‌లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. బోధన్ కోర్టు ప్రాంగణంలో 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. రవికుమార్, పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, వివిధ సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధానకూడళ్ల వద్ద యువకులు మువ్వన్నెలా జెండా ఎ గురవేసి స్వీట్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ చౌరస్తా సమీపంలో జాతీయ జెండాను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు నర్సింహరెడ్డి, ప్రధానకార్యదర్శి వాసు,అరవింద్,కళ్యాణ్, సీనియర్ నాయకులు గోపి, రామరాజు, సంగ్రామ్ పటేల్, ధర్మన్న, అశోక్ గౌడ్, పవన్, కిషన్, మోర్చాఅధ్యక్షులు సూరి, ఎస్సీ మోర్చా అధ్యక్షులుకృష్ణ, కార్యకర్తలు సింధి విజయ్, పవన్ కుమార్, పసులోటి గోపికిషన్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి ఉమ్మడి మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోటగిరి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, పోతంగల్ తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసీల్దార్ గంగాధర్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని మండల అధికారులు, సొసైటీ డైరెక్టర్లు, వివిధ సంఘనాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొట్టం మనోహర్, పత్తి లక్ష్మణ్, బర్ల మదు, షాహిద్, జుబేర్ పాల్గొన్నారు.

వర్ని: వర్నిమండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మార్కెట్ కమిటీ ఆవరణలో చైర్మన్ కులకర్ణి సురేష్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సభ్యులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సాయిలు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఐకేపీలో ఏపీఎం ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

రెంజల్: మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి పాఠశాలకు చెందిన విద్యార్థులు వాడవాడలా ర్యాలీలు నిర్వహించి ప్రధాన కూడళ్ల వద్ద జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్,పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ బాబురావు పాటు వివిధశాఖల అధికారులు జాతీయజెండాలను ఎగురవేశారు.

కమ్మర్‌పల్లి:మండలంలో ఆదివారం 76వగణతంత్ర దినో త్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అంజనేయులు ఎంపీడీవో రాజాశ్రీనివాస్, ఎంఈవో ఆంధ్రయ్య, ఎస్సై అనిల్ రెడ్డి ఏపీఎం గంగాధర్,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, ఏసీఎస్ చైర్మన్ రేగుంటదేవేందర్, వివిధపార్టీల అధ్యక్షులు, భరతమాతవద్ద బీజేపీ నాయకులు, మహనీయలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.

ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంతో పాటు అయా గ్రామాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక అధికారి ఎంపీడీఓశంకర్, సొసైటీ కార్యాలయం ఆవరణలో చైర్మన్ పోల మల్కారెడ్డి, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో, మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ ధన్వాల్ , ఐకేపీ కార్యాలయం ఆవరణలో ఏపీఎం గంగారాంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఏర్గట్ల:76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను అవిష్కరించారు. అందులో భాగంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీలత, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాము, ఎంపిడీవో కార్యాలయంలో ఎంపిడీవో వెంకటేశ్వర్లు, సొసైటీల్లో పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, బర్మ చిన్న నర్సయ్య, బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

మాక్లూర్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఆదివారం గణతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. మాక్లూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి ముత్తెన్న, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజశేఖర్‌తో పాటు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

నవీపేట: జాతీయ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్, సొసైటీ కార్యాలయం ఆవరణలో చైర్మన్ అబ్బన్న, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో నాగనాథ్, మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ వెంకట రమణ, ఐకేపీ కార్యాలయం ఆవరణలో ఏపీఎం భూమేష్ గౌడ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వేల్పూర్: వేల్పూర్ మండల, గ్రామాలలో ఆదివారం గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పచ్చలనడ్కుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 15ఆగస్టు, 26జనవరి జెండా పండగలకు సంబంధించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. వేల్పూర్‌లో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలకిషన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంతోష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సంజీవ్, జాన్కంపేట్ కేజీబీవీలో ప్రత్యేక అధికారిణి వినోద, వేల్పూర్ సొసైటీలో డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, పచ్చలనడ్కుడ, పడిగెల, రామన్నపేట్, మోతె సొసైటీలలో చైర్మన్‌లు లింబారెడ్డి, హన్మంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రాజేష్, ఏవో శృతి, ఈజీఎస్ కార్యాలయంలో ఏపీవో అశోక్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో రేణుక, కార్యదర్శులు, ప్రభుత్వగ్రామాల్లోవీడీసీసభ్యులు,కులసంఘాలు జెండాలను ఎగురవేశారు.

మోర్తాడ్: మండలంలోని గ్రామాల్లో గణతంత్ర్య దినోత్సవాలను ప్రజలు, అధికారులు ఘనంగా నిర్వహించారు. మోర్తాడ్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో హరిష్‌కుమార్, ఐకేపీ లో ఏపీఎం,ఎంఆర్‌సీలో ఎంఈవో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

భీమ్‌గల్: గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆదివారం పట్టణ కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ మహ్మద్‌షబ్బీర్, సీఐ సత్యనారాయణ, ఎస్సై మహేష్, ఎక్సైజ్ సీఐ వేణుమాధవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నెప్రేమలతలు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సత్య రమేష్, యూత్ అధ్యక్షుడు మల్లెల క్రాంతి, సభ్యులు నిశాంత, గణేష్, నికిల్, ఉపాధ్యాయులు రవీందర్, అశోక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్: డొంకేశ్వర్ మండలంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేష్‌కుమార్, ఎంఈవో రామకృష్ణ, ఏవో, ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని పలుప్రభుత్వ కార్యాలయాల్లో, కుల సంఘాలు, యువజన సంఘాలతో పాటు పలు వార్డుల్లో ఆదివారం గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ న్యాయాధికారి నసీం సుల్తాన, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజు, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యా యలంలో బీజేపీ సీనియర్ నాయకుడు లోక భూపతిరెడ్డి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆర్ఎంవో డాక్టర్ అమృత్ రాంరెడ్డిలు జాతీయ జెండా లను ఆవిష్కరించారు. అలాగే పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద 100అడుగుల భారీ జాతీయ పతాకాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పి.వినయ్‌రెడ్డి, శివాజీ విగ్రహం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, అంబేద్కర్‌చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జీ రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ మండలం వివిధ గ్రామాల్లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాజాగౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సాయిరాం, ఎంఆర్‌ఓలో ఎంఈవో రాజగంగారాం, వివిధ కార్యాలయాల్లో అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఆలూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్ జాతీయ జెండా ఎగురవేశారు. పీఏసీఎస్ కార్యాలయాలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

మెండోర: గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆదివారం మం డలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కా ర్యాలయంలో సంతోష్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వనజ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నారాయణ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేల్పూర్ మార్కెట్ కమిటీచైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు నాగంపేట్ శేఖర్, టీడీపీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడుసొసైటీ ఆధ్వర్యంలో చైర్మన్ రాజారెడ్డి,మెండోర, బుస్సాపూర్, కోడిచర్ల, వెల్కటూర్, సావెల్, దూదిగాం, చాకిర్యాల్, పోచంపాడ్, నెహ్రూనగర్, సోన్‌పేట్, నడిమితాండా గ్రామంలో గ్రామాల ప్రభుత్వ, ప్రైవే టు పాఠశాలలో జెండా పండగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్: 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గజానన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నయాబ్‌తహసీల్దార్ హరిష్‌కుమార్, ఆర్ఐ దశరథ్, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్నిగ్రామాల్లో గణతంత్ర్యదినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. జక్రాన్‌పల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్మాయి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోతో పాటు వివిధశాఖలఅధికారులు జెండాలను ఎగుర వేశారు.

ముప్కాల్: ముప్కాల్, బాల్కొండ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల గ్రామాల్లో గ్రామపంచాయతీల్లో, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌లు,ఎంపీడీవో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో హెచ్ఎంలు, వివిధ యువజన సంఘాలు, కులసంఘాలలో జాతీయ పతాకాలను ఎగురవేశారు.

● గణతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

బాల్కొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఎగురవేశారు. అనంతరం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు గణంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.


బోధన్‌లో జెండాకు గౌరవ వందనం చేస్తున్న బోధన్ సబ్ కలెక్టర్


బాల్కొండలో జాతీయజెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి


పచ్చలనడ్కుడలో బహుమతులను అందజేస్తున్న అన్వేష్‌రెడ్డి


ఆర్మూర్‌లో ఆర్డీవో కార్యాలయంలో..


ఆర్మూర్ క్లాక్ టవర్ వద్దజెండాను ఎగురవేసిన చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి


మాక్లూర్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్


డొంకేశ్వర్‌లో..


ఆర్మూర్‌లో..


నాయకుల వేషధారణలో ఎడపల్లి విద్యార్థులు


కమ్మర్‌పల్లిలో

అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

● జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్,జనవరి26 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చేటట్లు కృషి చేస్తామని జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతరావు తెలిపారు.ఆదివారం నిజాంసాగర్ మండలం సుల్తాన్‌నగర్ గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా పథకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవంనాడు పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ పంపిణీలో భాగంగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా పథకాలను అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు జాబితాలో పేరు లేకున్నా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించి ప్రతీఒక్కరికి న్యాయం జరిగేటట్టు విచ్చేస్తామని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, తహసీల్దార్ బిక్షపతి, ఎంపీడీవో,ఏవో, పిట్లం మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు చీకోటి మనోజ్ కుమార్,పార్టీ అధ్యక్షుడు ఉన్నారు.

● సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

జుక్కల్ నియోజకవర్గంలోని జుక్కల్ మం డలం కౌలాస్, మహ్మద్‌నగర్ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతారావు ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జుక్కల్ మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

మద్నూర్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని రాష్ట్ర ప్రజల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాలను మండలంలోని రాచూర్ గ్రామంలో జుక్కల్ శాసనసభ్యులు తోటలక్ష్మీకాంతారావు ప్రారంభించారు.ఈ కార్యక్ర మంలో డీఎల్‌పీవో నాగరాజు,తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో రాణి, వ్యవసాయఅధికారి రాజు,ఏపీ వో పద్మ, ఎంపీఓ, మార్కెట్ కమిటి చైర్మన్ సౌజన్య రమేష్, సింగిల్ విండో చైర్మన్‌పాల్గొన్నారు.


రాచూరులో పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దకొడప్‌గల్:జుక్కల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వం లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతారావ్ పేర్కొన్నారు. 76వ గణతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆనవాయితీ ప్రకారంగా క్యాంపు కార్యాలయంతో పాటు, ప్రసిద్ధి చెందిన కౌలాస్ కోటపై జాతీయ జెండాను ఎగురవేశారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

రైతులతో పాటు వ్యవసాయ కూలీ లకు ఆసరా కల్పించేందుకు గాను తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరో సా పథకం తోడునందిస్తుందని జుక్కల్ ఎమ్మేల్యే తోట లక్ష్మీకాంతారావ్ పేర్కొన్నారు. 4 పథకాలు అమలు కారక్రమంలో భాగం గా పెద్ద కొడప్‌గల్ మండలం చిన్న తక్కడ్‌పల్లి, జుక్కల్ మండలం బంగారుపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు వివిధ పథకాలకు సంబంధించిన పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్, తహసీల్దార్లు దశరథ్, హిమబిందు, ఎంపీడీవోలు లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీని వాస్,వ్యవసాయాధికార్లు కిషన్, మహేశ్వరి,నాయకులు మహేందర్‌రెడ్డి, చిప్ప మోహన్,మల్లప్పపటేల్, శ్యామప్ప పాల్గొన్నారు.

బిచ్కుంద:అర్హులైనపేద ప్రజలందరికి క్రమక్రమంగా ప్రభుత్వ పథకాలన్నీ వారందరికీ అమలవుతాయని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. ఆదివారం మండలంలోని గుండెకల్లురు గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్ల తెల్లరేషన్‌కార్డులు, నాలుగు పథకాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు గంగాధర్,పార్టీసీనియర్‌నాయకులు గోపాలరెడ్డి, రాజుపటేల్, హన్మంత్‌రావు,శంకర్ ఉన్నారు.

విద్యార్థి దశ నుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలి

కామారెడ్డిటౌన్,జనవరి 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థిదశ నుంచి దేశభక్తిని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతీలో ఆదివారం చేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు,సాంస్కృతిక రంగాల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులుకృషిచేయాలని తెలిపారు. నృత్యాలుచేసిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు విక్టర్,శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డీఓ రంగనాథ్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇందుప్రియ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మానాల మోహన్‌రెడ్డి

ముప్కాల్,జనవరి26(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం కోసమే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా కృషి చేస్తుందని రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బాల్కొండ మండల కేంద్రంలో జలాల్‌పూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటిలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ప్రతీ అర్హునికి రేషన్‌కార్డు అందజేస్తుందని ఆయన అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల 23, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 73, రేషన్‌కార్డులు 46, రైతు భరోసా 380 మంది లబ్ధిదారులకు అందజేశామని, ఇంక రాని లబ్ధిదారులకు కూడా మలివిడతలో అందజేస్తామని, ప్రజలు ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు. ముప్కాల్‌లో మండలంలోని వేంపల్లి గ్రామంలో ప్రజాపాలనలో ఘనంగా లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్ అధికారులతో కలిసి అందజేశారు.వేంపల్లి గ్రామంలో రేషన్ కార్డులు 96, రైతు భరోసా 25, ఇందిరమ్మ ఇళ్ల 95, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా9 లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి స్రవంతి, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో నరేష్ ఆనంద్, ఏంపీవో గౌస్‌మోది నోద్దిన్, మండల వ్యవసాయాధికారి సాయికృష్ణ, ఆయా శాఖల అధికారులు, పంచాయతీకార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


జలాల్‌పూర్‌లో మంజూరు పత్రాలను అందజేస్తున్న మానాల

అటవీ అధికారులను బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

ఎల్లారెడ్డి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అటవీ అధికారులను బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఫారెస్ట్ ఆఫీస్ నందు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న కోలా శ్రీనివాస్ నాయక్ గత మూడు నెలల క్రితం భవానిపేట్ గ్రామం లింగంపేట్ మండలంకు చెందిన అటవీ ప్రాంతం నందు విధులు నిర్వహిస్తుండగా ముంబాజీపేటకు చెందిన మాంజా నర్సేడ్ అనే వ్యక్తి అక్రమంగా తన జేసీబీతో అటవీ భూమిని చదును చేస్తుండగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అయిన శ్రీనివాస్ నాయక్ తన విధుల్లో భాగంగా మంజ నార్సేడ్ పై కేసు నమోదు చేసి జేసీబీని సీజ్ చేశాడు. ఇట్టి విషయమై గత కొన్ని రోజుల నుంచి హైకోర్టు నందు కూడా కేసు నడుస్తుంది. ఈనెల 26న శ్రీనివాస్ నాయక్ ఆఫీసులో ఉండగా మంజ నార్సేడ్, మంజా రాథోడ్ మరియు మాంజ గంగమ్మ ముగ్గురు ఆఫీసులోకి దౌర్జన్యంగా ప్రవేశించి మాజేసీబీనే సీజ్ చేస్తావా అంటూ తనని ఇష్టం వచ్చినట్టు బూతు మాటలు తిట్టి చంపేస్తామని బెదిరించినారని, అంతటితో ఆగకుండా ఫారెస్ట్ ఉన్నత అధికారులు రోడ్డు పై వాహనాల్లో వెళ్తుండగా వారిని అడ్డగించి ఇష్టం వచ్చిన బూతులు తిట్టి తమ విధులకు ఆటంకం కలిగించాడని, శ్రీనివాస్ నాయక్ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

● అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్

జక్రాన్‌పల్లి, జనవరి26(ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లి మండలం నారాయణ పేట్ గ్రామంలో అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్ అన్నారు.ఆదివారం మం డలంలోని నారాయణపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇంది రమ్మ ఆత్మీయ భరోసా మంజూరైన లబ్ధిదారులకు పత్రా లను అదనపు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నా రెడ్డి, సింగిల్‌విండోల చైర్మన్‌లు ఆర్మూర్ గంగా రెడ్డి, కాట్‌పల్లి నర్సారెడ్డి, ముని పల్లి మాజీసర్పంచ్ ఎం.చిన్నసాయిరెడ్డి, మం డల ప్రత్యేక అధికారి ప్రవీన్, ఎంపీడీవో సతీష్‌కుమార్, తహసీల్దార్ కిరణ్మా యి, ఎంపీవో యుసుఫ్‌ఖాన్, పీఆర్ఏఈ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొతంగల్‌లో బైక్ చోరీ

నవీపేట,జనవరి26(ఆంధ్రజ్యోతి): మండలంలోని పొతంగల్‌కు చెందిన మావురి నగేష్‌కు చెందిన బైక్ ఆదివారం మధ్యాహ్నం చోరీకి గురైంది. గ్రామ శివారులోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న తన పొలానికి వెళ్లిన ఆయన తన బైక్‌ను రోడ్డు పక్కన నిలిపి ఉంచి హ్యాండిల్ లాక్ వేసినప్పటికీ గుర్తు తెలియని ఇద్దరు దొంగలు బైక్‌ను అపహరించుపోయారు. ఈ విషయంపై నవీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా మండలంలో ఇటీవల బైక్ దొంగతనాలు పెరిగి పోయాయని, నిందితులను త్వరగా పట్టుకుని సంబంధిత చోరీకి బైక్‌లను స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పోచంపల్లిలో పథకాల మంజూరు పత్రాల అందజేత

వేల్పూర్, జనవరి26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులు, ఇంది రమ్మ ఇళ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు ఆత్మీయ భరోసా మంజూరు పత్రాలను ఆదివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ భారతి, ఎంపీడీవో బాలకిషన్, తహసీల్దార్ సంతోష్, ఏవో శృతి, ఈజీఎస్ ఏపీవో అశోక్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం

బాన్సువాడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జాతీయ జెండాకు అవమానం జరిగింది. 76వ రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం జాతీయ జెండాల ఆవిష్కరణ కార్యక్రమం దేశవ్యాప్తంగా కొనసాగింది. బాన్సువాడ పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయంలో మాత్రం జాతీయ జెండాకు అవమానం జరిగింది. సాయంత్రం 6 గంటలు దాటిన జాతీయ జెండా ఎగురుతూనే ఉంది. ప్రధాన రహదారి పక్కనే అటు సబ్ కలెక్టర్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ఫైర్‌స్టేషన్ కార్యాలయంలో సాయంత్రం ఐదు గంటలకే జాతీయ జెండాలను కానీ అటవీ శాఖ కార్యాలయం లో జాతీయ జెండాను ఐదు గంటలకే దించాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో జాతీయ జెండాకు అవమాన పరిచారని కార్యాలయంలో ఎవరూ లేకపోవడంతో రాత్రి వరకు జెండా ఎగిరిందనీ ప్రజలు పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దేశభక్తి చాటిన ఏర్గట్ల కాసి

• త్రివర్ణ పతాకం, ఆర్మీ గన్ తయారీ



తయారు చేసిన త్రివర్ణ పతాకం, ఆర్మీగన్



కళాఖండాన్ని ఎస్సైకు అందజేస్తున్న సతీష్

ఏర్గట్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్గట్ల గ్రామానికి చెందిన రాజారం సతీష్ తన వృత్తిలో భాగంగా తన వద్దగల చిన్న ఇనుము పరికరాలతో త్రివర్ణ పతాకం, ఆర్మీ గన్‌ను తయారు చేసి దేశభక్తిని చాటుకున్నాడు. ఆ కళాఖండాన్ని స్థానిక ఎస్సై రాముకు అందజేయగా ఆయన తన ప్రతిభ, దేశంపై ఉన్న భక్తి పట్ల సతీష్‌ను అభినందించారు. స్టేషన్ సిబ్బంది సైతం అభినందనలు తెలిపారు.



నసురుల్లాబాద్ క్రషర్ పక్కన తవ్వకాలు చేపడుతున్న దృశ్యం

నసురుల్లాబాద్‌లో మొరం అక్రమ రవాణా

• సెలవు దినం కావడంతో రెచ్చిపోయిన అక్రమార్కులు
• అధికారుల కనుసన్నలలో కొనసాగుతున్న దందా నడుస్తుంటూ ఆరోపణలు

నసురుల్లాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలో సెలవు దినాల్లో అక్రమ మొరం దందా యథేచ్ఛగా సాగుతోంది. ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా అధికారులకు సెలవుదినం కావడంతో, అధికారులు అందుబాటులో లేని సమయం చూసి క్రషర్ పక్కన అక్రమార్కులు మొరాన్ని తవ్వేస్తున్నారు. ఒక్కో టిప్పర్‌కు 4వేల నుంచి 5వేల మధ్య ధర పలుకుతుండడంతో వెంచర్లకు, ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. స్పందించాల్సిన ఉన్న మామూళ్ల మత్తులో ఉంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనితో అక్రమార్కులకు ఆడిందే ఆటగా మారింది. నిత్యం ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వాల్టాచట్టం ప్రకారం చలాన్ చెల్లించాల్సి ఉన్నా ఇదేమీ పట్టించుకోకుండా తమ దందా సాగిస్తున్నారు.

ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలి

• బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



రెపరెపలాడుతున్న 101 అడుగుల ఎత్తులో ఉన్న జాతీయ జెండా



జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు

బోధన్ రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఐక్యతా భావంతో కలిసి ముందుకు సాగాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా బోధన్ ఏకచక్ర సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన 101 అడుగుల జాతీయ జెండాను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకచక్ర సేవా సమితి మంచి నిర్ణయంతో రాష్ట్రం గర్వపడేలా బోధన్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో 101అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. 101అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యావికాస్ కళాశాల విద్యార్థిని ఫైజా సుల్తానా అనర్గళంగా ఇచ్చిన దేశ సందేహంతో ఎమ్మెల్యేతోపాటు ప్రజలు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినిని అభినందిస్తూ రూ.1.10లక్షల బహుమతి ఇస్తానంటూ ప్రకటించారు. దేశంకోసం, ధర్మంకోసం ప్రతీఒక్కరు కృషి చేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్యదాము, ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, ఏకచక్ర సేవా సమితి అధ్యక్షులు అంకు మహేష్ పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు అందిస్తాం

• రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు

రుద్రూర్, జనవరి26 (ఆంధ్రజ్యోతి): అర్హులకే సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని బొప్పాపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా కాసుల బాలరాజు మాట్లాడుతూ నిజమైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తారాబాయి, ప్రత్యేకాధికారిణి నిర్మల, ఎంపీడీఓ సురేష్ బాబు, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ సంతోష్, ఏఓ సాయికృష్ణ, పంచాయతీ సెక్రెటరీ చైతన్య, మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, మాజీ సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, పత్తి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రజాప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. నాలుగు పథకాలు ప్రారంభోత్సవంలో భాగంగా బాన్సువాడ మండలం చిన్ననాగారం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన నాలుగు పథకాల పత్రాలను లబ్ధిదారులకు కాసుల బాలరాజ్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీలను హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీఈఓ రాజు తహసిల్దార్ వరప్రసాద్ ఎంపీడీవో బషరుద్దిన్ ఎంపీఓ సత్యనారాయణ నాయకులు నార్ల సురేష్, చిన్న వెంకన్న యజరాజ్, రాజప్ప, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్న కాసుల బాలరాజు

'ఆంధ్రజ్యోతి'లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలో గల 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యూనిట్ బ్రాంచ్ మేనేజర్ నల్ల తిరుపతి రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ వేడుకల్లో ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్ కుమార్, ఏడీవీటీ అసిస్టెంట్ మేనేజర్ రాజేశ్వర్, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ భాస్కర్, సబ్ ఎడిటర్ నర్సింహారావు, స్టాఫ్ ఫొటోగ్రాఫర్ రతన్, నిజామాబాద్ ఆర్‌సీ ఇన్‌చార్జి ఆంజనేయులు, హెచ్‌ఆర్ రవి, సెక్యూరిటీ సిబ్బంది, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.







రాకెట్ ప్రయోగిస్తూ ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు



నృత్య ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

ఘనంగా గణతంత్ర వేడుకలు

జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నిజామాబాద్ నగరంతోపాటు ఆర్మూర్, బోధన్ డివిజన్లలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, జాతీయ జెండాను ఎగురవేశారు. నిజామాబాద్ నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు జెండాను ఎగురవేశారు. ఆయా శాఖలు తమ సేవలపై శకటాలను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

• స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న కలెక్టర్



స్వాతంత్ర సమరయోధులు, జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



దేశభక్తి పాటపై విద్యార్థుల ప్రదర్శన





ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆర్‌టీఏ శాఖ ప్రదర్శన



ప్రదర్శనలను తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు



ప్రదర్శనలను తిలకిస్తున్న ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు,

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులకు ధ్రువ పత్రాలు అందిస్తున్న కలెక్టర్

• కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

మాచారెడ్డి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. రైతుభరోసా, ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం మాచారెడ్డి మండలం రాజ్‌ఖాన్‌పేటలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మొదట కార్యక్రమానికి ముందు సీఎం సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నాలుగు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అమలుచేసే చర్యలు చేపట్టిందని తెలిపారు. రాజ్‌ఖాన్‌పేట్‌లో 56మంది ఇందిరమ్మ ఇళ్లు, 27మందికి రేషన్‌కార్డులు, 85మందికి రైతుభరోసా, 29మందికి ఆత్మీయ రైతుభరోసా పథకాలు మంజూరు ఉత్తర్వులు లబ్ధిదారులకు అందించామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డీవో రంగనాథ్ రావు, డీపీవో శ్రీనివాస్‌రావు, జిల్లా పౌరసరాఫరాల అధికారిమల్లికార్జున్‌బాబు, గృహ నిర్మాణ శాఖ పీడీ విజయపాల్‌రెడ్డి, ఎంపీడీవో నాగరాజు, తహసీల్దార్ శ్వేత తదితరులు ఉన్నారు.

పండుగ వాతావరణంలో ప్రజాపాలన పథకాల ప్రారంభం

• ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్

డిచ్‌పల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం రోజు నాలుగు సంక్షేమ పథకాలను ప్రజల మధ్యలో ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఐడీసీఎంఎస్ చైర్మన్ తారచంద్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని కమలపూర్ లో ప్రజాపాలన నాలుగు పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తారచంద్ నాయక్ మాట్లాడుతూ... అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా, పథకాలు నిరంతరం జరుగుతయన్నారు. గత ప్రభుత్వ హయంలో పేద భూములను కేసీఆర్ ప్రభుత్వం ధనవంతులకు కట్టబెట్టిందని, సాగుకు యోగ్యం లేని భూములకు కోట్లాది రూపాయలు రైతు బంధు ఇచ్చి ప్రజల సొమ్ము దుర్వినియోగం చే సిందన్నారు. కార్యక్రమంలో భాగంగా పలువురికి సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ యోహన్, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ ప్రభాకర్, ఆర్ఐ సంతోశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్, పార్టీనాయకులు పెద్దొళ్ల శ్రీనివాస్, ధర్మగౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆశిరెడ్డి, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

టీయూలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వీసీ

డిచ్‌పల్లి, జనవరి26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో ఆదివారం సామాజిక సమరత వేదిక, తెలంగాణ వర్సిటీ ఆధ్వర్యంలో సమరసత (అంటారని తనం రూపుమాపటం) కోసం కృషి చేసిన అహల్య బాయి ఓలకర్, సమరసత కృషి చేసిన సమత మూర్తుల చిత్రలతో కూడిన క్యాలెండర్ ఆవిష్కరణను టీయూ వీసీ యాదగిరి రావు చేశారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ.ఘంట చంద్రశేఖర్, ప్రొ.సంపత్, ప్రొ.అతిఖ్, ప్రతినిధులు సంగు, మధు, దిగంబర, వినోద్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు లబ్ధికోసమే సంక్షేమ పథకాలు

● రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నసురుల్లాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల సంక్షేమం కోసమే సంక్షేమ పథకాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నసురుల్లాబాద్ మండలంలోని రాముల గుట్ట తండాలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా నాలుగు పథకాలను ప్రారంభించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నిరుపేద లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, మండల ప్రత్యేక అధికారి దయానంద్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యకాంత్, మండల వ్యవసాయ శాఖ అధికారిని భవాని, బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెర్క శ్రీనివాస్, ప్రతాప్,కంది మల్లేష్, రాము, ఎగ్బాల్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత

తాడ్వాయి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంతయిపేట గ్రామంలో లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి రాజారాం ఆధ్వర్యంలో పథకాలకు సంబంధించిన పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద గ్రామంలో 467 రైతులకు మంజూరు అయినవి 135 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయినవి అని 22 ఆత్మీయ భరోసా ఎకరానికి 12 వేలు, 121 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో సయ్యద్ అలీ, సవిత రెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు జూకంటి వెంకట్ రెడ్డి, జక్కుల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు శివాజీ, లక్ష్మణ చారి, స్పోక్స్ పర్సన్ చౌకత్ అలీ, రాజు పంతులు, యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు, ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నడిమితండాలో..

రాజంపేట: మండలంలోని నడిమితండా గ్రామంలో ఆదివారం గ్రామ సభ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం అందించే నాలుగు పథకాల ధ్రువపత్రాలను అందజేసినట్లు తహసీల్ధార్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అపర్ణ, ఎంపీడీఓ రఘురాం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్, పలుశాఖలకు సంబంధించిన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని ఎల్లారం గ్రామంలో ఆదివారం ప్రజాపాలన గ్రామసభలో డీఆర్‌డీవో పీడీ సురేందర్ అర్హులైన లబ్ధిదారులందకీ మంజూరైన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాల పత్రాలను అందజేశారు. అలాగే అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మండలంలో 18068 మంది రైతులకు నేటి నుంచి రైతు భరోసా రైతుల బ్యాంకు ఖాతాలో పడుతుందని ఆయన తెలియజేశారు. మండలంలో మొత్తం 25638 ఎకరాల్లో సాగు భూమి ఉందని 408 ఎకరాలు సాగుకు ఉపయోగపడని భూమి ఉందని ఆయన తెలియజేశారు.

సీతారాంపల్లిలో..

దోమకొండ: మండలంలోని సీతారాంపల్లి గ్రామంలో ఆదివారం నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో సీతారాంపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజయ్‌రావ్, ఏవో మణిదీపిక, నాయకులు తిర్మల్‌గౌడ్, అనంత్‌రెడ్డి, శ్రీకాంత్, గ్రామ మాజీ సర్పంచ్ జలిగామ నాంపల్లి, గోపాల్‌రెడ్డి, సాయిలు,స్వామి,రామస్వామిగౌడ్, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, బాబు, సిద్దరాములు, నరేష్, సంతోష్, ఏఈవో మాన్యూష, కార్యదర్శి సౌందర్య, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అర్హులకు లబ్ధి

రామారెడ్డి: కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అర్హులకు అన్ని వసతులు కార్డులు పంపిణీ చేస్తున్నామని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. రామారెడ్డి మండలం కన్నాపూర్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం అర్హులకు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏలేటి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ సువర్ణ, వ్యవసాయ శాఖ అధికారి భానుశ్రీ, పశువైద్యాధికారి రామచందర్, గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ సిడిఎస్ చైర్మెన్ ఇర్షాద్, ఈజీఎస్ ఏపీవో ధర్మారెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రవికాంత్, సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మాగౌడ్ పాల్గొన్నారు.

రైతునగర్‌లో నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభం

బీర్కూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు ఆదివారం సీఎం లాంఛనంగా ప్రారంభించారు. ఇదిలా ఉండగా బీర్కూర్ మండలంలో రైతునగర్ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అనీల్, తహసీల్దార్ లత, ఎంపీడీవో భాను ప్రకాష్, ఎంపీఓ మహబూబ్, జీపీ కార్యదర్శి ప్రవీణ్, ఏఎంసీ వైఎస్ చైర్మన్ రాములు, మాజీ ఎంపీపీ రఘు, మాజీ సర్పంచ్ నాగేశ్వర్ రావు, సానెపు గంగారాం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గాంధారి: మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో ఆదివారం ప్రభుత్వం అందించిన నాలుగు పథకాలను ఆయా లబ్దిదారులకు అందించామని ప్రత్యేకాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్ధార్ సతీష్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, ఏఎంసీ చైర్మన్ పరమేష్, డీసీసీబీ జిల్లా డైరెక్టర్‌సాయికుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మన్, ఎంపీవో లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ సంజీవ్, మాజీ ఎంపీటీసీ తూర్పురాజు పాల్గొన్నారు.

గారడితో ప్రభుత్వ పథకాలు

బిచ్కుంద, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అర్హులను గుర్తించకుండా గ్రామాలలో విచారణలు చేపట్టకుండా గాలి లెక్కల గారడి చేసి ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్రావు దేశాయ్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం పాలన గొప్పలు చెప్పుకోవడంతోనే సరిపెట్టుకోవడమే కాకుండా రాష్ట్రప్రజలకు చెప్పుకోదగిన పథకాలు అందించిన పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్చర్‌రాజు,యాదరావు, పవన్, ఖల్లాప్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

రామారెడ్డి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలం పోసానిపేట్ గ్రామంలో ఆదివారం గ్రామంలోని క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి క్రికెట్ కిట్ ఇస్తానని గ్రామ మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్‌రెడ్డి తెలిపారు. 76వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 10 వేల విలువ గల బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ సాయిలు, సదాశివనగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్య నారాయణ, రైతు గ్రామ కమిటీ అధ్యక్షులు నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బండి పోచయ్య, చాకలి నరేందర్, చాకలి సాయిలు, పల్ల నిశాంత్, గాండ్ల ప్రవీణ్, గాండ్ల రవి, బలగం లింగం, బండి తిరుపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



బాన్సువాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు పోచారం..



జుక్కల్ పోలీస్ స్టేషన్‌లో..



ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో..

జిల్లాలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కామారెడ్డిటౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు, విద్యా సంస్థలు, కుల, యువజన, వ్యాపార, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో వాడ వాడల మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, స్వాతంత్ర సమర యోధులకు నివాళులు అర్పించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తన ఇంటి వద్ద బీఆర్ఎస్ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ స్పందన మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ, కౌన్సిలర్‌లతో కలిసి జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీని వాస్‌రావు జెండా ఆవిష్కరించారు. బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షురాలు అరుణతార, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. టీఎన్‌జీవోస్ కార్యాలయం వద్ద టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు జెండా ఆవిష్కరించారు. మున్సిపల్‌లోని 45,46,47 వార్డులలో కౌన్సిలర్‌లు జెండాను ఆవిష్కరించారు.

బిచ్కుంద: మండలంలోని ఆయా గ్రామాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్,ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం నాగరాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ మోహన్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

గాంధారి: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధారి తహసీల్ధార్ కార్యాలయంలో తహసీల్దార్ సతీష్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ రాజేశ్వర్, పోలీసుస్టేషన్‌లో ఎస్సై ఆంజనేయులు, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ సాయికుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శివాజీరావు, జెండాను ఆవిష్కరించారు.

సదాశివనగర్: మండలంలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీలార్ కార్యాలయంలో తహసీల్ధార్ గంగాసాగర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో సంతోష్,మార్కెట్ కమిటి కార్యాలయంలో చైర్మన్ సంగ్యానాయక్, పోలీసుస్టేషన్‌లో పీఎస్ఐ రంజిత్,సీఐ కార్యాలయం వద్ద సంతోష్‌కుమార్, ఆయా కార్యాలయాల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

తాడ్వాయి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని అధికారులు నాయకులు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో తహ సీల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ పాల్గొన్నారు.

దోమకొండ: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్ వద్ద తహసీల్దార్ సంజయ్‌రావ్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ మధుసూదన్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఇన్‌చార్జ్ ఎస్సై సుబ్రహ్మణ్యచారి జెండాను ఆవిష్కరించారు.

తాడ్వాయి: మండలంలోని రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

లింగంపేట: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరేష్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సుధాకర్, కళాశాలలో ప్రిన్సిపాల్ నరెందర్, సహకార సంఘంలో చైర్మన్ దేవెందర్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్, బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

భిక్కనూరులో ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

భిక్కనూరు: మండలకేంద్రంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బాగంగా మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్‌సీసీ విద్యార్థులు పరేడ్ ఆకట్టుకుంది.

బాన్సువాడ: పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాన్సువాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో చైర్మన్ బాల్‌రాజ్‌తో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం పట్టణంలోని కోర్టులో సివిల్ జడ్జి టిఎస్పి కుమారి భార్గవి జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అదేవిధంగా పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సత్యనారాయణ, రూరల్ సీఐ రాజేష్, పట్టణ సీఐ అశోక్‌లు పోలీస్ సిబ్బంది జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు.

బీర్కూర్: మండల వ్యాప్తంగా గణతంత్ర దినో త్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన వీధి వీధి మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. విద్యార్థులు జెండాలను చేత పట్టుకుని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఇదిలా ఉండగా బీర్కూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ లత జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజశేఖర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భానుప్రకాష్, ఐకేపీ కార్యాలయంలో అధ్యక్షురాలు నాగమణి, గ్రామ పంచాయతీలో సెక్రటరీ గనారాం, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కౌలాస్ ఖిలాపై..

నిజాంసాగర్: జుక్కల్ నియోజకవర్గంలోని కౌలాస్ ఖిల్లాపై జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు మువ్వ న్నెల జెండాను ఆదివారం ఎగరవేశారు. అనంతరం కౌలాస్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

నిజాంసాగర్ ఉమ్మడి మండలాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా నిజాంసాగర్ తహసీల్దార్ భిక్షపతి, మహమ్మద్‌నగర్ తహసీల్దార్ సవాయిసింగ్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో కార్యాలయాల్లో, గంగాధర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై శివకుమార్ స్థానిక ఆసుపత్రి ఆవరణలో రోహిత్ కుమార్ గౌడ్ భువన జెండాలను ఎగరవేసి గణతంత్ర దినోత్సవం ఆవశ్యకతను చాటి చెప్పారు. ఉమ్మడి మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలు గ్రామ పంచాయతీ భవనాల సముదాయంతో పాటు నిజాం సాగర్, మహమ్మద్‌నగర్ మండలాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, రవీందర్ రెడ్డిలు జెండాను ఎగరవేశారు.

నాగిరెడ్డిపేట: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలో, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రభాకర్ చారి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై మల్లారెడ్డి, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈవో భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో సాయికిరణ్, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నసురుల్లాబాద్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థులు, అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై లావణ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీవో సూర్యకాంత్, ఐకేపీ కారాయలయంలో ఏపీఎం గంగాధర్, మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సెంటర్లలో అంగన్ వాడీ టీచర్లు, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మూడు రంగుల మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

మద్నూర్: ఉమ్మడి మద్నూర్ మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ముజీబ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి బాన్సువాడ డీఎల్‌పీవో నాగరాజు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై విజయ్ కొండా, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ శ్రీనివాస్ పటేల్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు సాయిలు, భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు తుకారాం, మున్నూరు కాపు సంఘ కార్యాలయం వద్ద కర్ల సాయిలు, ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీల వద్ద కార్యదర్శులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

డోంగ్లి మండలంలో గణతంత్ర వేడు కలు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రేణుక చౌహాన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు శ్రీలేఖ, ఆయా గ్రామ పంచాయితీలలో కార్యదర్శులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

పెద్ద కొడప్‌గల్: పెద్ద కొడప్‌గల్, జుక్కల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో జాతీయ జెండా రెపరెప లాడింది.

ఎల్లారెడ్డి: పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మండల అధ్యక్షుడు సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు. అదేవిధంగా ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టులో న్యాయమూర్తి హారిక, ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ ప్రభాకర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేందర్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఎం పీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రకాష్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈఓ వెంకటేశం ఆవిష్కరించారు.

రామారెడ్డి: మండల కేంద్రంలో, గ్రామాల్లో, తండాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామారెడ్డి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఏలేటి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సువర్ణ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై నరేష్ జాతీయ జెండా ఎగురవేశారు.

ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

నాగిరెడ్డిపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మరో నాలుగు కొత్త సంక్షేమ పథకాలను ప్రారంభించిందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఆయన ఆదివారం మండలంలోని అచ్చయ్య పల్లి గ్రామంలో నాలు గు కొత్త సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ సభలో పాల్గొని లబ్ధిదారులకు మంజూరి పత్రాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి, నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, మండల ప్రత్యేక అధికారిని రత్నం, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రభాకర్‌చారి, మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, వాసురెడ్డి, కిష్టయ్య, ఇమామ్, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



అచ్చయపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అందజేత

ఎల్లారెడ్డి: పట్టణ పరిధిలోని సోమార్‌పెట్ బైపాస్ పక్కన నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆదివారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల తాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మన్నె ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ , కౌన్సిలర్ నీలకంఠం, అల్లం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్, నాయకులు మునుగొండ శ్రీనివాస్, విద్యా సాగర్, ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో అరణ్య అర్బన్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన

ఎల్లారెడ్డి: పట్టణ పరిధిలోని లింగారెడ్డిపేట్ అటవీ ప్రాంతంలోని 50 హెక్టార్‌లలో సెంట్రల్ ఫండ్ రూ.104 కోట్ల నిధులతో అరణ్య అర్బన్ పార్కు నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు శంకుస్థాపన చేశారు. అర్బన్ పార్కులోకి వస్తున్న పరికరాలు చేపట్టే నిర్మాణ పనుల వివరాలను డీఎఫ్‌వో నిఖిత ఎమ్మెల్యేకు వివరించారు. మార్చి, ఏప్రిల్ వరకు పనులు పూర్తి అవుతాయన్నారు. సుమారు నలభై ఎకరాలలో ప్రజలకు విసిటింగ్ కోసం ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో రామకృష్ణ, ఎఫ్ఆర్‌వో దివ్య, డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్, పృథ్వీరాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజితారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ప్రారంభం పండుగ వాతావరణంలా నెలకొంది

ఎల్లారెడ్డి: సంక్షేమ పథకాల ప్రారంభం గ్రామాలలో పండుగ వాతావరణంలా నెలకొందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి మండలంలోని మల్లాయిపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మన్నె ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు

ప్రతీఒక్కరు కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే జాజాల

ఎల్లారెడ్డి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని విగ్రహదాత, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని సాతెల్లి గ్రామంలో జరిగిన అంబేద్కర్ విగ్ర హావిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షే మం, శ్రేయస్సు కోరుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందు చూపుతో రాజ్యాంగంలో రిజర్వేషన్లను పొందుపరచడం జరిగిందన్నారు. అనంతరం పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్రపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బిట్ల సురేందర్, అట్కురి బబ్లు, బీఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆరుమూలం సతీష్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతీఒక్కరి పేరు జాబితాలో ఉండాలి

● జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ శరత్‌కుమార్

భిక్కనూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి పేరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల జాబితాలో ఉండాల్సిందేనని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ శరత్‌కుమార్ అన్నారు. ఆదివారం భిక్కనూరు మండలంలోని ర్యాగట్లపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, ఆత్మీయ భరోస, రైతు భరోస కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కలిగి ఉన్న వారి ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని సంబంధిత అధికారికి దర ఖాస్తు చేసుకుంటే చాలని అన్నారు. ఈ సంక్షేమ పథకాల ఎంపిక రాజకాయాలకు అతీతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతీఒక్కరికి రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ సంక్షేమ పథకాలను అందించాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. చిన్నచిన్న పొరపాట్లు జరిగి ఉండొచ్చు వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. ఎంతో ఆదర్శ గ్రామమైనా ర్యాగట్లపల్లిలో ఈ కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.



ర్యాగట్లపల్లిలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్‌కుమార్



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

శాంతి	- సంక్రాంతికి వస్తున్నాం
దర్శన్	- పుష్ప-2
ప్రియా 70	- డాకు మహారాజ్
ప్రియా 35	- గేమ్ చేంజర్

బాన్సువాడ

మహేశ్వరి	- గేమ్ చేంజర్
వెంకటేశ్వర	- డాకు మహారాజ్



చికెన్ ధరలు

రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	160
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

